ప్రజాశక్తి
ఆదివారం 3 సెప్టెంబర్ 2023 5
శ్రీ సత్యసాయి



గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

జిల్లాలో చేపడుతున్న అభివద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని కలెక్టర్ అరుణ్ బాబు పేర్కొన్నారు. శనివారం నాడు విజయవాడ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాల పైన సమీక్షించారు. కలెక్టరేట్లో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ టిఎస్ చేతన్, డిఆర్ఒ కొండయ్య సంబంధిత శాఖల అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాబోయే రబీ సీజన్‌లో నీటి లభ్యత రెవెన్యూ, రీ సర్వే, జాతీయ రహదారులకు భూ సేకరణ తదితర అంశాలపై సమీక్షించారు. రీ సర్వే వేగవంతంగా చేయాలని జాతీయ రహదారులకు, సెల్ టవర్లకు, గోడౌన్లకు అవసరమైన భూ సేకరణ చేయాలన్నారు. వ్యవసాయం పశుసంవర్ధక శాఖలో జరుగుతున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల స్థలాలు ఇళ్ల నిర్మాణ పనులు త్వరగతిన పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. కూలీలు అందరికీ ఉపాధి పనులు కల్పించాలన్నారు.

ఆయకట్టు రైతుల్లో అయోమయం

◆ పంట పెట్టుకోవాలా.. వద్దా అన్న మీమాంశ ◆ స్పష్టతనివ్వని అధికారులు







ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఆయకట్టు రైతులను అయోమయంలోకి పడేస్తున్నాయి. ప్రధాన ప్రాజెక్టుల్లోనూ నీరు ఆశించినంత లేదు. మరోవైపు జిల్లా ప్రాజెక్టుల్లో నీరు పూర్తిగా అడుగంటుతోంది. దీంతో ఆయకట్టుపై ఆధారపడి పంటలు సాగు చేసుకోవాలో లేదోనన్న మీమాంశ రైతాంగంలో నెలకొంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రైతులు సాగుకు సమయత్తమై ఉన్నారు. ఎప్పటిలాగానే నీరొస్తుందని భావించి పంట సాగు చేస్తే కీలక సమయంలో నీరు రాకపోతే పరిస్థితి ఏమిటన్న గుబులు రైతుల్లో నెలకొంది. ఇప్పటికే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కింద ఆయకట్టు రైతుల్లో ఆందోళన నెలకొంది. ఎప్పటిలాగానే నీరొస్తుందని తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కింద కణేకల్, బొమ్మనహాళ్ మండలాల్లో వరి నార్లు పెట్టుకున్నారు. గత వారంలో కాలువకు గండిపడి నీరురాక కొన్నిచోట్ల నారుమడులు ఎండిపోయే దశకు చేరాయి. రెండు రోజులుగా నీరు పునరుద్ధరణ కావడంతో కాస్తఊరట లభించింది.

ప్రధాన ప్రాజెక్టుల్లో అడుగంటిన నీరు

జిల్లాకు సాగు,తాగునీటిని అందించే ప్రధాన ప్రాజెక్టులు రెండున్నాయి. అందులో మొదటి తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కాగా, హంద్రీనీవా రెండోది. ఈ రెండు ప్రాజెక్టుల్లోనూ ప్రస్తుతానికి నీరుంది. అయితే పూర్తి స్థాయిలో 75.39 టిఎంసిలు ఉంది. ఇప్పటికే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు నీటిని వదిలారు. కాని ప్రధాన కాలువకు కొన్నేళ్లుగా మరమ్మతులు చేయకపోవడంతో తరచూ గండ్లు పడుతున్నాయి. నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. సెప్టంబర్‌లో వర్షాలు రాకపోతే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ద్వారా నీరు పూర్తి స్థాయిలో తీసుకోవడంలోనూ సమస్య రానుంది. ఇక శ్రీశైలం డ్యామ్ నుంచి హంద్రీనీవా ద్వారా జిల్లాకు నీరొస్తుంది. శ్రీశైలం డ్యామ్‌లో ప్రస్తుతం 81.91 టిఎంసిల నీరు మాత్రమే ఉంది. వర్షాలు వచ్చే నెల కూడా రాకపోతే ఇబ్బంది తలెత్తనుంది. దీంతో హంద్రీనీవా కింద ఆయకట్టు లేనప్పటికీ కాలువ వెంట ఆయకట్టు సాగవుతోంది. నీరు ఈ కాలువలో రాకపోతే పంటలు ఎండిపోయే అవకాశమున్నందున సాగు చేయవద్దని అధికారులు సూచిస్తున్నారు.

ప్రాజెక్టుల్లో తగ్గిన నీరు

జిల్లాలోనున్న ప్రధాన ప్రాజెక్టుల్లో నీరు చూస్తే పూర్తిగా తగ్గిపోయింది. పిఎబిఆర్ డ్యామ్ నిలువ సామర్థ్యం 11.1 టిఎంసి అయితే 1.9 టిఎంసిలే నీరు నిలువ ఉంది. 5.2 టిఎంసిల నిలువ సామర్థ్యమున్న మిడ్‌పెన్నార్‌లో 1.08 టిఎంసిల నీరుంది. రెండు టిఎంసిల సామర్థ్యమున్న భైరవానితిప్పలో 0.85 టిఎంసిలు నీరుంది. ఇలా ముఖ్యమైన ప్రాజెక్టుల్లో నీరు చాలా తక్కువగానే ఉంది.

ఆయకట్టు పరిస్థితి ఏమిటీ ..?

జిల్లాలో 2.84 లక్షల రిజిష్టర్డు ఆయకట్టుంది. ఇది ప్రధానంగా తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ కిందనే ఉంది. ఇందులో ఏటా లక్ష ఎకరాల వరకు తడి, ఆరుతడి పంటలకు నీరిస్తారు. ప్రధానంగా బొమ్మనహాళ్, కణేకల్, ఉరవకొండ, విడపనకల్లు మండలాలుంటాయి. హంద్రీనీవా కింద రిజిష్టర్డు లేకున్నా కాలువ వెంట ఉండే మండలాలు గుంతకల్లు, వజ్రకరూరు, ఉరవకొండ, బెళుగుప్ప మండలాలు ఉంటాయి. ఇక్కడ రైతులు వేల ఎకరాల్లోనే సాగు చేస్తారు. నీరు రాకపోతే ఈ రైతులకు ఇబ్బందులు తప్పవు.

పరిశ్రమలు మూసి... వెంచర్లగా మార్చి..!

◆ పరిశ్రమ భూముల్లో వెలుస్తున్న వెంచర్లు
◆ నాడు సూపర్ ఏ మిల్లు.. నేడు బి మిల్లు మూత
◆ రోడ్డున పడుతున్న కార్మికులు
◆ సర్వం కోల్పోయిన భూములిచ్చిన రైతులు



సుపర్ స్పిన్నింగ్ మిల్లు (ఫైల్ ఫొటో)


ప్రజాశక్తి-హిందూపురం

పరిశ్రమల పేరుతో తీసుకున్న భూముల్లో వెంచర్లు వెలుస్తున్నాయి... నష్టాల పేరుతో పరిశ్రమలను మూసివేస్తూ, పేద రైతులు ఇచ్చిన భూములతో పారిశ్రామికవేత్తలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం నియోజకవర్గంలో పలు పారిశ్రామికవాడలు ఉన్నాయి. పరిశ్రమలు వస్తే తమ బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని... ఈ ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెంది జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశతో హిందూపురం నియోజకవర్గం ప్రాంతంలో కారుచౌకగ వందలాది ఎకరాలను రైతులు అతి తక్కువ ధరకే పొలాలను ఇచ్చేశారు. ఇలా వచ్చిన పరిశ్రమల్లో ఈ ప్రాంత యువత తక్కువ వేతనాలకే కార్మికులుగా మారారు. ఈ యువత యాజమాన్యాల సంపద పోగుపడటానికి ఉపయోగపడ్డారు తప్పా, వారి జీవితాలు మాత్రం మారలేదు. కారుచౌకగ భూములు, శ్రామికశక్తి లభించడం, ప్రభుత్వల ప్రోత్సహకాలను పొందడం ఇలా అన్ని విధాల వసతులనూ ఉపయోగించుకున్న పారిశ్రామికవేత్తలు ప్రస్తుతం వారి అసలు స్వరూపాన్ని బయటపెడుతున్నారు. పరిశ్రమలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు రాడంతో వాటిని సొమ్ముగా చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. నష్టాలను చూపించి ఏకంగా పరిశ్రమలనే మూసివేస్తున్నారు. పరిశ్రమల కోసం కేటాయించిన భూములను రియల్టర్లకు కోట్లాది రూపాయాలకు విక్రయించి అందులో వెంచర్లను వేసేస్తున్నారు. పరిశ్రమల కోసం సాగులో ఉన్న భూములను ఇచ్చిన రైతులు మాత్రం సర్వం కోల్పోయి రోడ్డున పడుతున్నారు.

ఉమ్మడి అనంతపురం జిల్లాలో హిందూపురం ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందింది. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పారిశ్రామికవాడను ప్రారంభించక ముందే కిరికెర సమీపంలో 1962లోనే తమిళనాడు రాష్ట్రానికి చెందిన బాలకృష్ణన్ సుపర్-ఏ స్పిన్నింగ్ మిల్లును ఏర్పాటు చేశారు. ఆ సమయంలో వందలాది మందికి ఉపాధి కల్పించారు. కాలక్రమేణ 1630 మంది కార్మికుల వరకు అందులో ఉపాధి పొందారు. కొద్ది సంవత్సరాలకే సుపర్ స్పిన్నింగ్ ఏ మిల్లు యాజమాన్యానికి కోట్లాది రూపాయల ఆదాయం చేకూరింది. వేలాది మంది కార్మికుల జీవితాల్లో వెలుగునిచ్చి, ఉపాధి కల్పించిన కల్పతరువుగా సూపర్ ఏ స్పిన్నింగ్ మిల్లు మారింది. ఈ పరిశ్రమ లాభాలతో అనేక ఇతర పరిశ్రమలు, విద్యా సంస్థలను ప్రారంభించింది. 1983వ సంవత్సరంలో కొట్నూరు సమీపంలో సుపర్-బి, పరిగి మండలం గోర్రపల్లి వద్ద ప్రీకాట్ మెడిరీయన్ స్పిన్నింగ్ మిల్లులను ప్రారంభించారు. దీంతో పాటు కిరికెర వద్ద ఎల్ఆర్‌జి పేరుతో పాఠశాల, కళశాలలనూ ప్రారంభించారు. విద్యాసంస్థలు కూడా బాగా అభివృద్ధి చెందడంతో గత రెండూ సంవత్సరాల క్రితం మరో విద్యాసంస్థను ప్రారంభించారు. 2011లో గోరంట్ల రోడ్డులో సుపర్ సారా పేరుతో మిల్లును ప్రారంభించారు. ఇలా ఈ ప్రాంతంలో పరిశ్రమలు పెరిగి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన కల్పతరువుగా సుపర్ స్పిన్నింగ్ మిల్లు నిలిచింది. వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఎన్‌జి బాలకృష్ణన్ మరణాంతరం కార్మికులు వారి సొంత నిధులతో పట్టణంలో ప్రధాన కూడలిలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

రాత్రికి రాత్రే యంత్రాల తరలింపు...

బాక్రుష్ణన్ మరణం తరువాత సూపర్ స్పిన్నింగ్ మిల్లు పరిశ్రమ నిర్వహణలో చాలా మార్పులు వచ్చాయి. ప్రస్తుతం ఉన్న యాజమాన్యం కార్మికుల పొట్టగొట్టి ప్రభుత్వం, కార్మిక శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా రాత్రికిరాత్రే పరిశ్రమలో ఉన్న యంత్రాలను తరలించేసింది. పరిశ్రమ భూములను రియల్టర్లకు విక్రయించారు. దీంతో ఇప్పటికే కిరికెర వద్ద పరిశ్రమ భూమిలో వెంచర్లు వెలిశాయి. 2011లో ప్రారంభించిన సుపర్ సారా మిల్లు స్థలాన్ని వేరే పరిశ్రమకు లీజుకు ఇచ్చారు. ప్రస్తుతం సుపర్-బి మిల్లు మూసివేశారు. ఈ స్థలాన్ని రియల్టర్లకు విక్రయిస్తారా...?, ఎవైన పరిశ్రమలకు లీజుకు ఇస్తారా...? అన్న విషయం యాజమాన్యం నిర్ణయంపై ఆధారపడి ఉంది. పరిశ్రమలు, స్థానిక యువత ఉపాధిపై, దృష్టి సారించాల్సిన పాలకులు, ప్రజా ప్రతినిధులు వీటి గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా విన్నకుండి పోతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నూతన పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి కల్పిస్తామంటూ తరచూ చెబుతున్న సమయంలో ఉన్న పరిశ్రమలు మూతబడుతున్నా స్థానిక నేతల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం గమనార్హం.



Super Spinning Mills Limited

Regd. & Central Office : "Elgi Towers" P.B. 7113, Green Fields, 737-D, Puliakulam Road, Coimbatore - 641 045.

S. No	Disclosure on closure of operations of any unit / division (entirety or piecemeal)		
i)	Date of such binding agreement, if any, entered for sale of such unit/division, if any	Not Applicable	
ii)	Amount & percentage of turnover or revenue or income and net worth of the listed entity contributed by such unit or division during the last financial year	Figures based on financial year 2022-23	
		Turnover of the unit	Rs. 7966 lakhs
		Percentage of Turnover to total income	93%
		Net Worth of the entity contributed by the unit	Rs. 8594 Lakhs (approximately)
iii)	Date of closure or estimated time of closure	31.08.2023	
iv)	Reasons for closure	a. Unviable operations due to continuous production loss in spite of attempts to turn it around. b. The SUPER B Unit experienced a major breakdown of the Machine, resulting in a potential higher restoration cost.	

We request you to kindly take the same on record.

Thanking you

Yours truly
For Super Spinning Mills Limited
Narmatha G K
Narmatha G K
Company Secretary and Compliance Officer

RECOGNISED EXPORT - TRADING HOUSE
Phone : +91-422 - 2311711, Fax : 91 - 422 - 2311611, E-mail : super@ssh.saraelgi.com
CIN : L17111TZ1962PLC001200 Web : www.superspinning.com

యంత్రాలను అమ్మకానికి పెట్టిన లేఖ

పథకం ప్రకారం కార్మికుల సంఖ్య తగ్గింపు

యాజమాన్యం పరిశ్రమలను మూసి వేయాలని ఒక పథకం ప్రకారం కార్మికుల సంఖ్యను తగ్గిస్తూ వచ్చింది. సుపర్-బి మిల్లులో దాదాపు 1600 మంది కార్మికులు పని చేస్తుంటే కార్మికులపై భారీగా పనిఒత్తిడి పెంచింది. నిబంధనల మేరకు పరిశ్రమలో కార్మికులకు స్వేచ్ఛాయుత వాతవరణాన్ని కల్పించాల్సిన యాజమాన్యం కార్మికులను వేధిస్తూ ఇచ్చిన వేతనాల్లో సెక్యూరిటీ డిపాజిట్ పేరుతో తీసుకోవడం, పని ఒత్తిడి పెంచి, పని చేయలేదని రూ.1000 అపరాధ రుసం విధించడం లాంటివి చేసి కార్మికుల సంఖ్యను తగ్గించింది. మరికొంత మందికి విఆర్ఎస్ ప్రకటించి ఇంటికి పంపారు. చివరకు పరిశ్రమ మూసివేసే సమయంలో కేవలం 76 మంది మాత్రమే ఉన్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సుపర్-ఏ మిల్లు కార్మికులకు మాత్రం ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారమూ ఇవ్వలేదు. తమకు న్యాయం చేయాలని కార్మికులు కోర్టును ఆశ్రయించారు. హైకోర్టు బెంచ్ సైతం కార్మికులకు న్యాయం చేయాలని తీర్పును వెలువరించినట్లు తెలుస్తోంది. అనంతపురం కార్మిక శాఖ కోర్టులో మాత్రం ఇంత వరకు ఈ కేసు పరిష్కారం కాలేదు. ఇలా పురం పారిశ్రామిక వాడలో ఒక్కో పరిశ్రమ మూత వేస్తూ, ఆ భూములను అమ్మేసుకునే కుట్రలు జరుగుతున్నాయి. దీనిపై ప్రజాప్రతినిధులు స్పందించి తప్పని సరి పరిస్థితుల్లో పరిశ్రమలు మూసి వేయాల్సి వస్తే ఆ భూములను సంబంధిత పేద రైతులకు వెనక్కు ఇచ్చేయాలని స్థానికులు కోరుతున్నారు.

సామాజిక రుగ్మతలపై చైతన్యం తేవాలి

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ



ఎన్జీవో కార్యకలాపాలపై చర్చిస్తున్న అదనపు జిల్లా జడ్జి శైలజ

ప్రజాశక్తి-హిందూపురం

సామాజిక రుగ్మతలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. శనివారం స్థానిక జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మహిళల విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బాలికల పాఠశాలల్లో సదస్సులను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సహకారం అందించాలన్నారు. పని ప్రాంతాల్లో మహిళలు ఎదుర్కొంటున్న లైంగిక వేధింపులను తెలుసుకుని సంబంధిత అధికారుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. దీనికి తోడు పనిచేసే ప్రాంతాల్లో కార్మికులకు అందుతున్న సౌకర్యాలు, పనిగంటలు, దిన కూలి తదితర అంశాలపై ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ఈ విషయాల్లో తమ వంతు సహకారం కూడా అందిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతతో మెలిగి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ఐకమత్యంతో కషి చేయాలన్నారు. అనంతరం జరిగిన లోక్ అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఏజీపీ శ్రీనివాసరెడ్డి, న్యాయవాదులు కృష్ణారెడ్డి, సుదర్శన్, నవేరా, పార్వతి, ఆంజనేయులు, నాగేంద్ర, రకీబ్, నవీన్, సుధాకర్, లోక్ అదాలత్ శారద, హేమావతి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తాం

ప్రజాశక్తి-హిందూపురం



సంపు వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

నీలకంఠపురం వాటర్ వర్క్స్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను విరమించే ప్రశక్తే లేదని, అవసరమైతే నిరవధిక దీక్షకు సిద్ధం అవుతామని కార్మికులు పేర్కొన్నారు. జిల్లాలో మడకశిర, హిందూపురం డివిజన్‌లలోని శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు నీటి సంపు వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నీటి సరఫరాలో పనిచేస్తున్న కార్మికులకు బకాయిలు ఉన్న ఐదు నెలల వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ చెల్లించాలని డిమాండ్ చేస్తూ గత నెల 29 నుంచి సమ్మె చేస్తున్నామన్నారు. కార్మికులకు ఇస్తున్న వేతనంలో ఎస్ఎస్ఆర్ ప్రకారం కాకుండా రూ.2500 తగ్గించి కాంట్రాక్టర్ ఇస్తున్నారన్నారు. మరి కొందరికి ఐదు నెలల నుంచి వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వేతనంలో కోతతో పాటు 18 నెలల పిఎఫ్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న అధికారుల్లో, కాంట్రాక్టర్‌లో కనీస చలనం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిటియు నాయకులు ఓబులన్న, కార్మిక సంఘం అధ్యక్షులు కెవెల్.సోమశేఖర్, ఉపాధ్యక్షులు జి.మంజునాథ్, కార్యదర్శి నారాయణప్ప, ట్రెజరర్ బాలకష్ణ, పరిగి ఉపాధ్యాయులు ఎం.రామాంజనప్ప తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

జనసేన అధినేత, సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా ఆ పార్టీ నాయకులు పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. శనివారం పట్టణంలోని హనుమాన్ సర్కిల్‌లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 42 మంది యువకులు రక్తదానం చేశారు. వద్ధాశ్రమం, ఆసుపత్రుల్లో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పవన్‌కళ్యాన్ రాజకీయాల్లో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు అబ్దుల్లా, పత్తి చంద్రశేఖర్, నియోజకవర్గ నాయకులు డాక్టర్ పల్లపు తిరుపతేంద్ర, పుట్టపర్తి, కొత్తచెరువు, నల్లమడ, ఒడిసి మండలాల కన్వీనర్లు తలారి పెద్దన్న, పూల శ్రీనివాసులు, మహేష్, ఈశ్వర్ పాల్గొన్నారు.

ఎంజిఎం హెచ్ఎంగా సావ్రాజ్యం

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని మహాత్మ గాంధీ మున్సిపల్ హైస్కూల్ (ఎంజిఎం) హెచ్‌ఎంగా సావ్రాజ్యం శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇదే పాఠశాలలో అడ్మిషన్, పదవ తరగతి పూర్తి అయిన వారికి టిసిలు ఇచ్చే సమయంలో అవినీతికి పాల్పడిందన్న ఆరోపణలపై జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి రంగస్వామి సమగ్ర విచారణ చేసి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించారు. జూలై నెలలో ఈమెను ప్రభుత్వం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం వాటిపై క్లీన్‌చిట్ ఇచ్చి ఇదే పాఠశాలకు పోస్టింగ్ ఇవ్వడంపై విద్యార్థి సంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

మండల అభివృద్ధికి పాటుపడదాం : ఎంపిపి

ప్రజాశక్తి-బత్తలపల్లి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బగ్గిరి త్రివేణి

మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేసి మండల అభివృద్ధికి పాటు పడుదామని ఎంపిపి బగ్గిరి త్రివేణి పేర్కొన్నారు. ఎంపిపి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఎంపిడిఒ సౌజన్యరుధూరి, తహసీల్దార్ యుగేశ్వరీదేవి, వైఎస్ ఎంపిపిలు సాకే పార్వతి, గజ్జెల వెంగళరెడ్డి, శాశ్వత ఆహ్వానితులు గుర్రం శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉందని, సర్పంచులు, కార్యదర్శులు ఈ విషయంపై దృష్టి సారించి సమస్యను అధిగమించాలని సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ వరలక్ష్మి పర్యవేక్షించాలని ఆదేశించారు. మండలంలో పంటలు ఎండుముఖం పట్టాయని, వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు భరోసా కల్పించాలన్నారు. పంట నమోదులో రైతులకు నష్టం తెచ్చేలా వ్యవహరించవద్ద న్నారు. ప్రజాప్రతినిధులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. మండలస్థాయి అధికారులందరూ హాజరు కావాలని, గైర్హాజరయ్యే వారిపై చర్యలు తప్పవన్నారు. అంతకుముందు ప్రజాప్రతినిధులు సభా మందిరంలో వైఎస్ఆర్ చిత్రపటాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ వరలక్ష్మి, ట్రాన్స్‌కో ఎఇ శివయ్య, వైద్యాధికారి గంగిరెడ్డి, మండల ఇంజినీర్, సర్పంచులు పాడే విజయచంద్రారెడ్డి, గుజ్జల రమాదేవి, తేడిపోతుల గోపాల్ ప్రభాకరరెడ్డి, ఎంపిటిసిలు ఆంజనేయులు, రమణమ్మ, సుజాత, కోఆప్షన్ మెంబర్ కరీంసాబ్, వైసిపి మండల కన్వీనర్ జయ, నాయకులు చెన్నారెడ్డి, సత్యనారాయణరెడ్డి, కమతం ఈశ్వరయ్య, వీరనారప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాల నిర్లక్ష్యం

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మున్సిపాలిటీ పరిధిలోని కర్ణాటక నాగేపల్లి కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈఎస్ వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆయనతో పాటు పార్టీ శ్రేణులు శనివారం ఆ కాలనీలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం సమరభేరిలో భాగంగా కర్ణాటక నాగేపల్లికి సంబంధించిన సచివాలయం వద్ద సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని నిరసన తెలుపుతున్నామన్నారు. ఈ కాలనీలో సుమారు 60 కుటుంబాలు అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారన్నారు. ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని కాలనీవాసులు అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకపోయిందన్నారు. శ్మశానవాటికకు స్థలం చూపించారే తప్ప పట్టా ఇవ్వలేదన్నారు. విద్యుత్ సౌకర్యం, కాంపౌండ్ లేదని విమర్శించారు. పేదలపై ఇంటి, చెత్త పన్నుతో పాటు విద్యుత్ భారాలు వేస్తున్నారే తప్ప సదుపాయాలు కల్పించలేదన్నారు. ఉపాధి లేక పలువురు వలస వెళ్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. అనంతరం సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి బ్యాళ్ళ అంజి, నాయకులు రామాంజనేయులు, సాయి, వెంకటమ్మ, నారాయణమ్మ, లలితమ్మ, కష్ణవేణి, సుబ్బమ్మ, శాంతి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన విద్యుత్, పెట్రోల్, డీజిల్ ధరలను తక్షణమే తగ్గించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని 33వ వార్డు సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, బాబ్‌జాన్, ఫాజిల్, జిలాన్, నాగరాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారం మోపుతున్నాయన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా ధరలు పెంచబోమని చెప్పిన నాయకులు సామాన్య ప్రజల కోసం పనిచేయకుండా అదాని, అంబానీ వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయని విమర్శించారు.

చిలమత్తూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం చేపట్టిన సమరభేరిలో భాగంగా మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్‌స్టాండ్ సమీపంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సామాన్య, మధ్య తరగతి ప్రజలపై భారాలు వేస్తున్న బిజెపిని గద్దె దించాలని పిలుపునిచ్చారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ ధరలను వెంటనే తగ్గించాలని, నిత్యావసర వస్తువులు ధరలను, విద్యుత్ కోతలను నియంత్రించాలని, రైతులకు 9గంటల విద్యుత్ ఇవ్వాలని, ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే చిలమత్తూరును కరువు మండలంగా ప్రకటించాలని, పంచాయతీ, స్వచ్ఛ భారత్ కార్మికుల న్యాయమైన కోర్కెలను తీర్చాలని, చిలమత్తూరు, కోడూరు వారాంతపు సంతలను ఆధునీకరించాలని, ఉపాధి హామీ కూలీలకు దిన కూలీ రూ. 600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కేటాయించాలని సంతకాల సేకరించి కలెక్టర్‌కు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు లక్ష్మినారాయణ, రామచంద్ర, సూర్యనారాయణ, కోర్లకుంట గోపాలక్రిష్ణ, ఆది, రాము నగేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



పుట్టపర్తిలో సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈఎస్.వెంకటేష్

పక్కాగా ఓటర్ల జాబితా పున:పరిశీలన

సబ్ కలెక్టర్ కె.కార్తీక్

ప్రజాశక్తి -పెనుకొండ

ఓటర్ల జాబితా పున్ణపరిశీలన ప్రక్రియ పక్కాగా జరగాలని పెనుకొండ సబ్ కలెక్టర్ కె.కార్తీక్ ఆదేశించారు. హౌస్ టూ హౌస్ సర్వే, తొలగించిన ఓటర్ల జాబితా పున్ణపరిశీలనలో భాగంగా శనివారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్న స్పందన హాలులో పెనుకొండ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సబ్ కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారం-7, తొలగించిన ఓటర్ల జాబితా పున్ణపరిశీలన ప్రక్రియ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో స్పెషల్ ఆఫీసర్లతో జరుగుతుందని తెలిపారు. ఇందులో ఏమైనా లోటు, పాట్లు ఉంటే తెలపాలన్నారు. సమావేశంలో సబ్ కలెక్టర్ కార్యాలయ ఎఒ రమణ, పెనుకొండ ఎఇఆర్ఒలు, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ బి.హనుమంతు, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ సి.గణేష్‌కుమార్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సబ్ కలెక్టర్ ఆఫీస్ షాషావలి, ఎలక్షన్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్‌కార్తీక్)

జనసేన పార్టీలో 30 మంది చేరిక

ప్రజాశక్తి-ముదిగుబ్బ

జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధు సూదన్‌రెడ్డి సమక్షంలో ముదిగుబ్బ పట్టణానికి చెందిన 30 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరామన్నారు. ముఖ్యంగా రైతులు, మహిళలు, నిరుద్యోగులు, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జనసేన అధికారంలోకి రావాలన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ బలోపేతానికి శాయశక్తులా పని చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో ఆర్‌ఎంపి గోవిందు, మద్దినేని పెద్దన్న, ఎస్ఎం బాషా, దేరంగుల ఓబుళపతి, శీన, ఖలీల్, కుప్పల రామస్వామి, కుప్పల రమణయ్య, కుప్పల రవి, పవన్‌కుమార్, చాంద్‌బాషా, శ్రీరాములు, స్వామి, అలీ, తదితరులు ఉన్నారు.

నూతన పింఛన్లు పంపిణీ

సోమందేపల్లి : మేజర్ పంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, ఉప సర్పంచి వేణు, వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, ఇఒఆర్‌డి నాగరాజురావు ఆధ్వర్యంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లను పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి నాగముని మాట్లాడుతూ మండల కేంద్రంలోని నాలుగు సచివాలయాలకు సంబంధించి ప్రభుత్వం 56 మందికి నూతన పింఛన్లు మంజూరయ్యారని తెలిపారు. కార్యక్రమంలో సచివాలయం-2 కార్యదర్శి మల్లికార్జున, పింఛనుదారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

గాండ్లపెంట : మండల పరిధిలోని మల్లమీదపల్లి పంచాయతీలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం జాతీయ పౌష్టికాహా ర కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడీ కార్యకర్త లక్ష్మీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది షహనాజ్, ఎఎన్ఎం సరస్వతీ, అంగన్వాడీ కార్యకర్తలు సుమలత, కళావతి, వాసవీ, కమలమ్మ, శోభారాణి, ఆశా కార్యకర్తలు, పిల్లలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిక

కదిరి అర్బన్ : వైసిపి నాయకులు మక్బుల్ సమక్షంలో సమీర్‌ఖాన్ ఆధ్వర్యంలో శనివారం 30 మంది యువకులు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్బుల్ నాయకత్వాన్ని బలపరిచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన యువకులకు మక్బుల్ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మక్బుల్ మాట్లాడుతూ పార్టీని మరింత బలోపేతం చేసి మరోమారు అధికారం చేపట్టేందుకు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

'నవోదయ'లో పుస్తకాలు పంపిణీ

లేపాక్షి : సైన్స్ అండ్ టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమేటిక్స్, వివిధ రంగాల్లో మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉందని, ఆ సమస్యను అధిగమించేక్రమంలో శనివారం స్థానిక నవోదయ పాఠశాల, కళాశాలలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో ప్రతిభావంతులైన బాలికల కోసం 'విజ్ఞాన్ జ్యోతి' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో ప్రధానాచార్యులు నాగరాజు పర్యవేక్షణలో సైన్సు విభాగం ఆధ్వర్యంలో 12వ తరగతి బాలికలకు వైజ్ఞానిక, ఇంజినీరింగ్ పుస్తకాలు, 10వ తరగతి బాలికకు సిస్టమ్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'విజ్ఞాన్ జ్యోతి' పుస్తకాలతో నవోదయ విద్యార్థినులు


ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైఎస్ఆర్

ప్రజాశక్తి-కదిరిటౌన్

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్ వర్ధంతి పురస్కరించుకొని శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని విగ్రహం వద్ద ఎమ్మెల్యేతో పాటు వైసిపి శ్రేణులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ హయాంలో హంద్రీనీవా కాలువల ద్వారా నదుల అనుసంధానం చేపట్టారన్నారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసి రైతులకు ఉచితంగా విద్యుత్‌ను అందజేశారన్నారు. ఆరోగ్యశ్రీ తీసుకువచ్చి ప్రాణదాతగా నిలిచారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో నిరంతరం ప్రజల్లో ఉండేలా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

పెనుకొండ : 'పేదల గుండెల్లో వైఎస్ చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే శంకరనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని మడకశిర రోడ్డులో ఉన్న విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్పర్సన్ ఫరూక్, వైస్ ఛైర్మన్ సునీల్, జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిపి గీతా రామ్మోహన్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు ప్రకాష్‌రెడ్డి, కన్వీనర్ బాబు, టౌన్ కన్వీనర్ నరసింహ, నాయకులు వైశాలి జయశంకర్‌రెడ్డి, మునిమడుగు శ్రీనివాసులు, శంకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు. వైఎస్ఆర్‌టిఎఫ్ పెనుకొండ డివిజన్ అధ్యక్షులు వైఎస్ఆర్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాడిశెట్టి శ్రీనివాసులు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపి కృష్ణారెడ్డి, నాగశేఖర్, విజయకుమారం ^నాయక్, సురేందర్‌రెడ్డి, రామలింగారెడ్డి, విజయకుమార్, మారుతి ప్రసాద్‌రెడ్డి, సిద్దిఖ్ పాల్గొన్నారు. సీనియర్ నాయకులు పుప్పం సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకురాలు సానే ఉమారాణి కార్యాలయంలో వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం పాదయాత్రగా వైఎస్ఆర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాలకూరు అశ్వర్థమ్మ, రంగారెడ్డి, సజ్జారెడ్డి, శెట్టిపల్లి ఎంపిటిసి శ్రీధర్‌నాయక్, కృష్ణారెడ్డి, దుద్దేబండ రాము, ధనుంజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తచెరువు : స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి నాన్న వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ జగన్మోహన్‌రెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవిశంకర్, సర్పంచి రాధానాగరాజు, వైస్ సర్పంచి యుగంధర్, ఎంపిటిసి రఫీ, జిల్లా కార్యవర్గ సభ్యులు పాదయాత్ర వాల్మీకి శంకర్, సింగిల్‌విండో అధ్యక్షులు నాగభూషణ, అంగడి సత్తి, అశోక్, వెంకటరాముడు, ఎల్లప్ప, మధు, సుబ్బారావు, నరేందర్‌రెడ్డి, కేశవరెడ్డి, ప్రకాష్, డీలర్ మారుతి, బళ్లారి బాబు, శీన, మురళి, ప్రభావతమ్మ, నారాయణ, రమణారెడ్డి, ధనుంజయ పాల్గొన్నారు.



కదిరిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి



పెనుకొండ ఆసుపత్రిలో బ్రెడ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

సంప్రదాయ రాజకీయాలకు కాలం చెల్లింది

కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి టౌన్

సంప్రదాయ రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రతి ఒక్కరు శాస్త్రీయత, సాంకేతికతను జోడించుకొని ముందుకు వెళ్లాలని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ సూచించారు. పట్టణంలోని తాయి గ్రాండ్‌లో శనివారం కందికుంట ఆధ్వర్యంలో శనివారం ఆర్‌టిఎస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్య అతిథిగా పరిశీలకులు హరిప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాలు, పలు అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం కందికుంట మాట్లాడుతూ టిడిపి శ్రేణులు టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాల న్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలోని 42 సెంట్ల ప్రభుత్వ స్థలంపై తహశీల్దార్‌తో మాట్లాడినానని, భూమి కట్టబెడితే పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ప్రజా సమస్యలపై పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మట్టి మాఫియా రెచ్చిపోతుందని, స్థానిక ఓ ప్రజాప్రతినిధి తమ్ముడు కాంట్రాక్టర్ పనులకు అక్రమంగా మట్టిని తోలుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బండారు మనోహర్ నాయుడు, నాగేంద్ర, పర్వీన్‌బాను, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న క్లస్టర్, బూత్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట వెంకట ప్రసాద్

ఎస్కేయూ సభ్యునిగా కొమ్ము విజయ్‌భాస్కర్ నియామకం

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణానికి చెందిన సివిల్ ఇంజినీర్, వాస్తు ప్లానర్ కొమ్ము విజయభాస్కర్ శ్రీకష్ణదేవరాయ యూనివర్సిటీ సభ్యునిగా నియమితుల య్యారు. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి నుంచి శనివారం ఆదేశాలు జారీ అయ్యాయి. ఈయన కదిరిలో వాల్యువర్‌గా పనిచేస్తున్నారు. ఈయన తండ్రి కొమ్ము వీరప్ప గతంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గా పనిచేశారు. విజయభాస్కర్ కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు, బిందెలు పంపిణీ చేశారు. గతంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్‌గానూ పని చేశారున. ఈయన అన్న కొమ్ము రామకృష్ణ రైల్వే బోర్డు మెంబర్‌గా పని చేశారు. వీరి కుటుంబం దివంగత సిఎం వైఎస్ఆర్‌కి సన్నిహితంగా మెలిగారు. విజయభాస్కర్ నియామకం పట్ల పలువురు హర్ష వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్కేయూ సభ్యునిగా నియమించినందుకు సిఎం జగన్, సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే పిపి సిద్ధారెడ్డి, హేమచంద్రారెడ్డి, ఎస్కేయూ విసి రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



కొమ్ము విజయ్‌భాస్కర్

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యప్రదర్శన

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని పుట్టపర్తి, గోరంట్ల, కొత్తచెరువు విద్యార్థులు ధర్మవరంలోని శ్రీ రాఘవేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించిన 352వ ఆరాధన ఉత్సవంలో నత్య ప్రదర్శనలో ప్రతిభ కనబరిచారు. శ్రీ లలిత నాట్య కళానికేతన్, నత్య గురువు బాబు బాలాజీ ఆధ్వర్యంలో విద్యార్థులు నత్య ప్రదర్శన నిర్వహించారు. పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద ఉన్న విద్యార్థులు, హేమీషా, రీతిమ అమేయ, గోరంట్ల ఉదయ్ కిరణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు జయప్రనిత, వేదప్రజ్ఞ, గ్రూపూ, సోలో చేసిన నత్య ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం రాఘవేంద్ర స్వామి దేవాలయంలో నత్య కళాకారులను సన్మానించి, పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువు బాపు బాలాజీ, పాముదుర్తి సర్పంచి గుర్రంపాటి జ్యోతి, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థినులతో గురువు బాబు బాలాజీ

మృతుని కుటుంబానికి పరామర్శ

నల్లచెరువు : మండల పరిధిలోని ఉబిచర్ల పంచాయతీ గొర్లవాండ్లపల్లిలో రెండురోజుల క్రితం హరి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకొన్న మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ శనివారం ఆ గ్రామం వెళ్లి హరి కుటుంబాన్ని పరామర్శించి రూ. 20వేలు అందజేవారు. అలాగే ఆ కుటుంబానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పి.రాజశేఖర్, గుత్తా ప్రసాద్, రఘునాథ్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



బత్తలపల్లి టిడిపి పథకాలపై ప్రచారం చేస్తున్న నాయకులు

టిడిపి పథకాలపై విస్తృత ప్రచారం

బత్తలపల్లి : బత్తలపల్లిలో శనివారం టిడిపి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ, మహాశక్తి, మినీ మేనిఫెస్టో పథకాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఇందులో భాగంగా తెలుగు మహిళలు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు రూపొందించిన పథకాలను వివరిం చారు. అలాగే రాబోయే ఎన్నికల్లో పరిటాల శ్రీరామ్‌ను ఆశీర్వదించాలని అభ్యర్థించారు. వైసిపి పాలనలో ప్రజలు కష్టాలు అనుభవించారని, వచ్చేది టిడిపి ప్రభుత్వమే అన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, నియోజ వర్గ ఆర్‌టిఎస్ అప్పస్వామి నాయుడు, నెట్టెం రమణ, చల్లా శ్రీనివాసులు, జక్కంపూటి నగభూశణ, తాళ్లూరి సతీష్, రంగానా యుడు, రవి, అయ్యప్ప, ఐటిడిపి హరి, మహిళా నాయకురాలు బిబి, సాంబ, మారుతి, రామాంజి, నాగార్జున, నారాయణ స్వామి, లక్ష్మినారాయణ, బొజ్జప్ప, శివయ్య, మండల శీన, వంశీ, మహేష్, భారతి, రాజేశ్వరి, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.



అఖిలపక్షం సమావేశంలో మాట్లాడుతున్న గుండుమల తిప్పేస్వామి

కృష్ణా జలాలను మడకశిరకు తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే

ప్రజాశక్తి-మడకశిర

పట్టణంలోని ఆర్‌అండ్‌బి విశ్రాంతి భవనంలో శనివారం జరిగిన జల సాధన సమితి అఖిలపక్ష సమావేశంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హంద్రీనీవా ప్రాజెక్టులో భాగంగా మడకశిర బైపాస్ కెనాల్ నుంచి కరువు ప్రాంతమైన మడకశిర నియోజకవర్గానికి మొట్టమొదటిసారిగా కృష్ణా జలాలను తీసుకొచ్చిన ఘనత చంద్రబాబుదే అన్నారు. నియోజకవర్గంలో ఉన్న 165 చెరువులకు నీరు పారాలంటే కాలువను వెడల్పు చేసి బైపాస్ కెనాల్ నిర్మించడం ద్వారానే సాధ్యమని తెలిపారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి , ఉమ్మడి జిల్లా అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి: 'గుండుమల'

మడకశిర : టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి తెలిపారు. పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయంలో శనివారం 'భవిష్యత్తుకు గ్యారెంటీ'పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు రూపొందించిన పథకాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు పులివెందుల పార్థసారథిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, రాష్ట్ర టిఎన్‌టియుసి కార్యదర్శి గురుమూర్తి, మండల కన్వీనర్లు కుమారస్వామి, లక్ష్మీనారాయణ, గణేష్, దాసిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్ ఉమాశంకర్, ప్రధాన ప్రధాన కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

తనకల్లు : మండల పరిధిలోని బాలసముద్రం ఎస్సీ కాలనీ మారప్పగారిపల్లికి చెందిన పి.వెంకటరమణ శనివారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు కొట్టి అశ్వర్థకుమార్ ఆ కుటుంబానికి తక్షణ సాయంగా రూ. 5,016 అందజేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి కార్యకర్త మృతికి నివాళి

కదిరి టౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డుకు చెందిన వైసిపి కార్యకర్త షబ్బీర్ మృతిచెందిన విషయం తెలుసుకొన్న సిఇసి సభ్యులు పూల శ్రీనివాస్‌రెడ్డి అక్కడికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మహిళ అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-నల్లచెరువు

మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని రామస్వామి గుడి సమీపంలో శనివారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... మండల కేంద్రంలోని రామస్వామి గుడి సమీపంలో నివసిస్తున్న మంగమ్మ(40) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు, బంధువులు గర్తించి హుటాహుటిన ఆమెను నల్లచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలియజేశారు. మహిళ ఆత్మహత్యా లేక మరేదైనా కారణం ఉందాన్నది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది.

గుప్త నిధుల వేటగాళ్లపై కేసు నమోదు

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణ సమీపంలోని వగ్గప్పగారి కుంట వద్ద ఉన్న కొండపై గుప్తనిధుల కోసం ప్రయత్నాలు చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మాట్లాడుతూ గుప్తనిధుల వేటగాళ్లు ఇకపై ఇలాంటి చర్యలకు పాల్పడకుండా ఏడాది పాటు రూ. లక్ష పూచీకత్తుతో తహశీల్దార్ వద్ద శనివారం బైండోవర్ చేశామన్నారు. పట్టుబడిన వారిలో కోనాపురం పెద్దన్న, చెన్నేకొత్తపల్లికి చెందిన చాకలి వినోద్, రామగిరికి చెందిన చాకలి వెంకటేష్, పెనుకొండ బిటిఆర్ కాలనీకి చెందిన వడ్డి బసవ, శ్రీరాములు ఉన్నట్లు తెలిపారు. వీరిపై పురావస్తు ఆస్తులు ధ్వంసానికి ప్రయత్నించారని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

గాండ్లపెంట : మండల పరిధిలోని కురుమామిడి సచివాలయం పరిధిలోని రెక్కమాను వద్ద ఉన్న వంకలో నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం సీజ్ చేసినట్లు ఎస్ఐ బి.మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. వివరాలు.. గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో సిబ్బందితో వెళ్లి రెక్కమానుకు చెందిన షాన్‌వాజ్‌కు చెందిన ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. దాడుల్లో జమేదార్ తిరుమలరెడ్డి, కానిస్టేబుల్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గుంతను తప్పించబోయి చెట్టును ఢీకొన్న కారు.. ఐదుగురికి గాయాలు

ప్రజాశక్తి-బత్తలపల్లి

గృహ ప్రవేశానికి వెళ్లి వస్తూ మార్గమధ్యలో గుంతను తప్పించబోయి కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్న సంఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం మండల పరిధిలోని మాల్యవంతం గ్రామ సమీపంలో చోటుచేసు కొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తాడిమర్రి మండలంలోని కునుకుంట్ల గ్రామంలో గృహ ప్రవేశానికి హాజరై తిరిగి కారులో స్వగ్రామం వెళ్తుండగా మార్గమధ్యలో మాల్యవంతం గ్రామ సమీపంలో రహదారిపై గుంతను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో అనంతపురం నగరానికి చెందిన శివమ్మ, సావిత్రి, మంగపట్నంకు చెందిన పద్మావతి, ఉప్పరపల్లికి చెందిన దంపతులు సరోజమ్మ, కొండారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వీరిని వెంటనే బత్తలపల్లి ఆర్డిటి ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించా రు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నటు బత్తలపల్లి పోలీసులు తెలిపారు.

పంచాయతీ అభివృద్ధికి సహకరించండి

హిందూపురం : రూరల్ మండల పరిధిలోని మలగూరు గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని శనివారం సర్పంచి రమేష్, ఎంపిటిసి తులసి, ఏకాశప్ప నియోజకవర్గ నేత వేణురెడ్డిని కోరారు. తొలుత వారు పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వేణురెడ్డిని కలిసి సన్మానించారు. అనంతరం పంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, మండల కన్వీనర్ నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, సర్పంచి లలితరాము, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నందమూరి నగర్‌మోహన్, పి.చలపతి, శేఖర్, బాబాసాబ్, మురళి, నరసింహులు, పి.నాగరాజు, ఎస్.నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

పెనుకొండ : పట్టణంలోని ఇస్లాపురం సింగిల్‌విండో కార్యాలయంలో శనివారం అధ్యక్షులు సల్లా సూర్యప్రకాశ్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్‌రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు మునిమడుగు శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, సొసైటీ సిఇఒ ఎస్.నరసింహప్ప, అసిస్టెంట్ సెక్రటరీలు జె.హరికృష్ణ, ఎస్.రామ్మోహన్, అటెండర్ కె.నాగార్జున తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపా రు. అనంతరం కొట్నూరు వద్ద ఉన్న అనాథాశ్రమంలో వృద్ధులు, అనాథలతో కలిసి జన్మదిన వేడుకలను జరుపుకొన్నారున. ఈ సందర్భంగా అనాథ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, అన్నదానం ఏర్పాటు చేశారు.

అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార వారోత్సవాలు

ఓబుళదేవరచెరువు : మండల పరిధిలోని తంగేడుగుంట గ్రామం బుచ్చిరాజుపల్లి అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ కార్యకర్త వరలక్ష్మి ఆధ్వర్యంలో మదగవారిపల్లి, నల్లచెరువుపల్లి, బలిజపల్లి, గొల్లవారిపల్లి, లింగవారిపల్లి కార్యకర్తలందరూ కలిసి పౌష్టికాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పౌష్టికాహార వారోత్సవాల గురించి గర్భిణులు, బాలింతలు, గ్రామ పెద్దలకు వివరించారు. అలాగే ఆకుకూరలు, పండ్లు, వివిధ రకాల పండ్లలో సంపూర్ణ పోష్టికాహారం ఉంటుందని, బొప్పాయి తినండి రే చీకటి రాకుండా నివారించండి అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు పాలు, గుడ్లు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగనవాడీ కార్యకర్తలు లక్ష్మీనారాయణమ్మ, గంగాదేవి, అరుణ, భారతి, రత్నమ్మ, ఎఎన్ఎం, గ్రామ సమైక్య లీడర్స్, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన

పుట్టపర్తి రూరల్ : విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాలు, ఇతర అంశాలపై పోలీసులు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం జిల్లాలోని అన్ని పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలపై క్లుప్తంగా వివరించారు. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు, వాహన చట్టాలు, హెల్మెట్, సీటు బెల్ట్ ధరించడం వల్ల కలిగే భద్రతా ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. చిన్న వయస్సులోనే బాల్య వివాహం చేయడం వల్ల తలెత్తే ఇబ్బందులు, భవిష్యత్తులో జరిగే విషయాలను తెలిపారు. ప్రతిఒక్కరూ ఈ విషయాలు తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థినుల పట్ల పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రకృతి ప్రకోపం-పాలకుల వైఫల్యం..!

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

తీవ్ర వర్షాభావ పరిస్థితులతో ఉమ్మడి అనంతపురం జిల్లా దుర్భిక్షం అలుముకుంటోంది. 2019వ సంవత్సరం నుంచి జిల్లాలో వర్షాలు బాగానే రావడంతో జిల్లాలో పచ్చటి వాతావరణం నెలకొంది. ప్రకృతిలో కొంత మార్పు వచ్చిందని భావించారు. ఇటువంటి తరుణంలో 2023లో దేశ వ్యాప్తంగానే వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. సీజన్ ప్రారంభమైనప్పటి నుంచే ఇటువంటి వాతావరణం ఏర్పడింది. జులై నెల ఆఖరులో అల్పపీడన ప్రభావంతో వర్షాలు కొంత పడటంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఆగస్టులో చినుకు జాడ కనిపించలేదు. జిల్లా వ్యాప్తంగా కేవలం 13 మిల్లీమీటర్లు మాత్రమే ఆగస్టు నెలలో వర్షం పడింది. వంద సంవత్సరాల కాలంలో కీలకమైన ఆగస్టు నెలలో ఇంత వర్షపాత లోటుండటం గమనార్హం. ఏది ఏమైనా ఈ రకమైన వాతావరణ పరిస్థితులు నెలకొనడం ప్రకృతి ప్రకోపమనే చెప్పాలి. పాలకుల వైఫల్యాలూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. నాలుగేళ్లుగా ప్రాజెక్టుల మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడం ఈఏడాది సమస్యగా మారింది. గతేడాది వర్షాలు బాగా రావడంతో నీరు పుష్కలంగా వచ్చింది. పెన్నానది, చిత్రావతి మొదలుకుని అన్ని నదుల్లో నుంచి వంద టిఎంసిల నీరు వృథాగా దిగువకు పోయింది. నీటిని నిలువ చేసుకునే సామర్థ్యం లేక ఈ నీరు వృథా అయ్యింది. దీనికితోడు జిల్లాకు ప్రధాన సాగునీటి వనరుగానున్న తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ ఆధునీకరణ మధ్యలో ఆగడంతో తరచూ గండ్లుపడుతున్నాయి. ఈఏడాదీ అదే పరిస్థితి నెలకొంది. అసలే వర్షాల్లేని సమయంలో తుంగభద్ర డ్యామ్‌కు వచ్చిన నీరైనా జిల్లాకు తెచ్చుకుందామంటే తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువకు తరచూ గండ్లుపడుతున్నాయి. ఈ ఏడాది మూడుసార్లు గండ్లుపడ్డాయి. దీంతో ఆయకట్టు కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొంది. ఇక బోరుబావుల కింద పంటనైనా రక్షించుకుందామంటే విద్యుత్ సరఫరాలోనూ సమస్య ఉంది. తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తామని చెప్పిన ప్రకటన ఆచరణలో లేదు. ఆరు గంటలు కూడా రావడం లేదు. దీంతో బోరుబావుల కిందనున్న పంటలు కూడా ఎండిపోతున్నాయి. ప్రకృతి ప్రకోపానికి తోడు ప్రభుత్వ వైఫల్యాలు వెరసి రైతులను తీవ్రమైన ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి. ఇంతటి దయనీయ స్థితి జిల్లాలో నెలకొన్నా ఇప్పటి వరకు మంత్రులెవరూ కరువు పరిస్థితులపై కనీసం సమీక్ష చేయకపోవడం శోచనీయం. ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గాల సమీక్షను పూర్తి చేశారు. కాని కరువు, విద్యుత్ సమస్యతో రైతులు పడుతున్న ఇబ్బందులపై మాత్రం ఎటువంటి సమీక్ష లేకపోవడం శోచనీయం. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలోనూ దీనిపై చర్చ జరగలేదు. దీన్ని బట్టి ప్రభుత్వం కరువను ఎంత సీరియస్‌గా తీసుకుందన్నది స్పష్టమవుతోంది. విపక్షాలు కరువు సమస్యపై స్పందిస్తూన్నాయి. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. విద్యుత్ సమస్యపై రైతులు చేస్తున్న ఆందోళనలో పాల్గొనడమే కాకుండా పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కరువులో ఉన్న జిల్లావాసులను ఆదుకునే చర్యలు చేపట్టడంపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.



జనసేన ఆధ్వర్యంలో బిసి హాస్టల్‌కు ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం పట్టణంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా భారీ కేక్ కట్ చేసి పవన్‌కళ్యాణ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలోని తారకరామాపురంలోని బిసి బాలుర వసతి గృహంలో 140 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, హాస్టల్‌కు 10 ఫ్యాన్లు పంపిణీ చేశారు. హాస్టల్‌లో మినరల్ వాటర్ సౌకర్యం లేదని విద్యార్థులు తెలుపగా త్వరలోనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నూతనంగా నిర్మిస్తున్న పార్టీ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికులకు పెద్ద ఎత్తున సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు.

చిలమత్తూరు : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అలాగే అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ రాజకీయాల్లో సరికొత్త ఒరవడితో ముందుకుపోతున్న పవన్‌కళ్యాణ్‌ను వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిన్నా, ప్రవీణ్, అగ్గి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారున. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



చిలమత్తూరులో అన్నదానం చేస్తున్న జనసేన నాయకులు



ధర్మవరంలో పవన్ కళ్యాణ్ అభిమానులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేస్తున్న చిలకం మధుసూదన్ రెడ్డి

కార్యక్రమంలో మండల కన్వీనర్ పూల శివప్రసాద్, నాయకులు జయరాం, నరేంద్ర, భూపతి, విజయ్, జనార్ధన్, చంద్ర, సల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండల కేంద్రంలో భారీ కేక్ కట్ చేశారు. మండల పరిధిలోని పాముదుర్తి గ్రామంలో 60 మంది యువకులు రక్తదానం చేశారు. జానకంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ జయరాం, నాయకులు శివప్రసాద్, శ్రీనివాసులు, మహేష్, మన్సూర్, సాయికుమార్, సునీల్‌కుమార్, నాగభూషణ, కార్తీక్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

వైఎస్ఆర్‌కు ఘన నివాళి


నల్లచెరువులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి, నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

పేదల గుండెచప్పుడు వైఎస్ అని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని నియోజకవర్గ ఇన్‌ఛార్జి దీపికవేణురెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని వైసిపి కార్యాలయం, ప్రయివేటు బస్టాండ్‌లో ఉన్నా వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పరిగి బస్టాండ్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి హనుమంతరెడ్డి, రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, మండల కన్వీనర్ నక్కలపల్లి శ్రీరామిరెడ్డి, వాల్మీకి నరేష్, కొటిపి బసిరెడ్డి, రామ్మూర్తి, వాల్మీకి సుభాష్‌గాంధీ, పట్టణ మహిళ విభాగం అధ్యక్షురాలు నాగమణి, హుమయూన్, సాధిక్, చాంద్‌బాషా, ఇలియాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ నెంబర్లు, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

తనకల్లు : అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పరితపించిన మహానేత వైఎస్ఆర్ అని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి కొనియాడారు. స్థానిక నూతన గ్రామ సచివాలయం వద్ద వైసిపి సినియర్ నేత డాక్టర్ బత్తల వెంకటరమణ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ బత్తల హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచి సరస్వతి, నాయకులు కొక్కంటి శ్రీనివాసులు, భక్తవత్సలరెడ్డి, సంజీవ్‌రెడ్డి, బిఎస్ నిజాం, సిద్ధారెడ్డి, హేమశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సంపంగి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద మండల వైసిపి శ్రేణులు విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే చిత్రపటానికి పూజలు చేసి కొబ్బరి కాయలుకొట్టి, జోహార్ వైఎస్ఆర్, వైఎస్ఆర్ అమర్ హై అంటూ నినాదాలతో హోరెత్తించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి పి.రూప, ఎంపిపి చంద్రశేఖర్, బి.నారాయణరెడ్డి, జెట్టి మారుతిరెడ్డి, కన్వీనర్ బోయ తిమ్మయ్య, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కలిపి శ్రీనివాసులు, రాజగోపాలరెడ్డి, రాజారెడ్డి, ఎన్.నారాయణరెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సచివాలయ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : సోమందేపల్లిలో వైసిపి నాయకులు వేర్వేరుగా వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పిటిసి డిసి అశోక్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. అలాగే మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, నాగినేని చెరువు సర్పంచి అంజి నాయక్, వైస్ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ ఛైర్మన్ పొగాకు రామచంద్ర హాజరయ్యారు. వీరు స్థానిక పెద్దమ్మ గుడి సర్కిల్ నుంచి వైఎస్ఆర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించి అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే అన్నదానం ఏర్పాటు చేశారు.

బుక్కపట్నం : స్థానిక తెర కూడలిలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో దుద్దుకుంట వెంకటరామి రెడ్డి, ఎంపిపి శ్రీధర్‌రెడ్డి, నాగలక్ష్మిరాజు, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్‌రెడ్డి, కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పార్వతి, నాయకు లు రామలింగారెడ్డి, పతంజలి, కొత్తకోట కేశప్ప, కేశప్ప, మల్లికార్జున, హనుమంతరెడ్డి, నారాయణస్వామి, నాగభూషణం, ఈశ్వర్, ఓబులేసు, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మోహన్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రమణరెడ్డి, జడ్పిటిసి అనితమ్మ, వైస్ ఎంపిపి నారాయణస్వామి, ఎంపిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ధర్మవరంలో వైఎస్ఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులు, కార్యకర్తలు

ధర్మవరం టౌన్ : నాయకులు, కార్యకర్తలు వైఎస్ అడుగుజాడల్లో నడిచి వైసిపికి మంచి గుర్తింపు తేవాలని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, పెనుజూరి నాగరాజు కోరారు. వారు పట్టణంలోని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలన కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింత ఎల్లయ్య బాల గోపాల్, నాయకులు రాయపాటి రామకృష్ణ, చాంద్‌బాషా, తొండమాల రవి, ఎస్పీ బాషా, తీర్థాల రమణ, చెలి మి పెద్దన్న, సుబాన్‌బాషా, కత్తే పెద్దన్న, రమణ, రవీంద్రరెడ్డి, జింక కంబగిరి, ప్రసాద్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక బస్సు షెల్టర్‌లో వైసిపి సీనియర్ నాయకులు ఇందుకూరు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మలకవేమల క్రాస్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి జడ్పిటిసి తిరుమల సేవేనాయక్, ఎమ్మెల్యే సిద్ధారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బత్తలపల్లి : జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీరర్ బగ్గిరి బయపరెడ్డి, వైస్ ఎంపిపి గజ్జెల వెంగళరెడ్డి స్థానిక కూడలిలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, కమతం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

తలుపుల : స్థానిక వైసిపి నాయకులు పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి మహమ్మద్ రఫీ నాయక్, పురుషోత్తమరెడ్డి, కులశేఖర్‌రెడ్డి, బి.సూర్యనారాయణరెడ్డి, ఓబుళరెడ్డి, టోపీ రమణ, ఫయాజ్ అహ్మద్, చింతమరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, బోరు మధుసూదన్‌రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, యరమారెడ్డి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


రొద్దంలో వృద్ధులకు బ్రెడ్డు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

గాండ్లపెంట : స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి వైసిపి మండల కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి జగన్మోహన్, సర్పంచి రహంతుల్లా, ఆర్‌బికె ఛైర్మన్ శంకరనాయుడు, రవీంద్రారెడ్డి, మహమ్మద్ ఫారుక్, పామిడి మహమ్మద్ ఇక్బాల్, ఉత్తన్న, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు


హిందూపురంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దీపికవేణురెడ్డి, నాయకులు

మడకశిర రూరల్ : పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుభద్ర నాగేంద్ర మాట్లాడుతూ వైఎస్ఆర్ కు భారతరత్న అవార్డు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ నళిని, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, సింగిల్‌విండో అధ్యక్షులు రామిరెడ్డి, ఎంపిపి కవిత, జడ్పిటిసి సరోజమ్మ, మున్సిపల్ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, నాగేంద్రయాదవ్, విక్రమ్, డైరెక్టర్ వేణు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : వైసిపి ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ మద్దే రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల కృష్ణారెడ్డి, ఎంపిపి పర్వీన్‌బాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, షామీర్‌బాషా, తుమ్మల బాబా, జోలి బాబా, భారతి సిమెంట్ రఫిక్, సర్పంచి గోవిందు, అశ్వత్థరెడ్డి, లక్ష్మిరెడ్డి, జానీబాషా, భాస్కర్‌రెడ్డి, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : స్థానిక వైఎస్ విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో ఎంపిపి పురుషోత్తమరెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజారెడ్డి, సర్పంచి మురళి, రవీంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


కొత్తచెరువులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైసిపి నాయకులు

కదిరి టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి డాక్టర్ బత్తల వెంకటరమణ అధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి నాయకులు సంపంగి గోవర్ధన్, బాబా, ఏసురత్నం, జాకీర్, బత్తల రామ్‌ప్రసాద్, చంద్రశేఖర్‌రెడ్డి, నూర్, బత్తల యువసేన సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని మాధవ గురుకులంలో వైసిపి మైనారిటీ నాయకులు కె.సాదత్ అలీఖాన్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉదయం అల్పాహారం ఏర్పాటు చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు.

కదిరి అర్బన్ : పేద, బడుగు, బలహీన వర్గాల పాలిట పెన్నిధిగా నిలిచిన వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని సిఇసి సభ్యులు, రాష్ట్ర వైసిపి నాయకులు పూల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పట్నం పంచాయతీ వీరేపల్లిపేటలో ఏర్పాటు చేసిన వైఎస్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.


తనకల్లులో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైసిపి నాయకులు


చిలమత్తూరులో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైసిపి నాయకులు


కదిరిలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బత్తల వెంకటరమణ


కదిరిలో వైఎస్ విగ్రహం వద్ద మాట్లాడుతున్న పూల శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
పెనుకొండ
ప్రత్యేక అనుబంధం శ్రీ సత్యసాయి జిల్లా
4 పేజీలు సెప్టెంబర్-2023

రాయల రాజధాని
పెనుకొండ
శ్రీకృష్ణదేవరాయల
రెండవ రాజధానిగా పరిపాలన
వార్త 3లో



తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం

తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 78 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 78 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 43 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం మున్ముందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.



ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహ నరంగా హత్యానం తరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయ మనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన దృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.



ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుంచి విజయవాడకు మారింది. విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

'రాయల' రాజధాని పెనుకొండ



శ్రీకృష్ణదేవరాయల రెండవ రాజధానిగా పరిపాలన

కాలక్రమంలో పెనుకొండపై పాలకుల చిన్నచూపు

పెనుకొండ పర్యాటక అభివృద్ధి మాటలకే పరిమితం..!

"అహో ఆంధ్రభోజ.. శ్రీ కృష్ణదేవరాయల విజయనగర సామ్రాజ్య నిర్మాణ తేజోవిరాజా.. ఈ శిథిలాలలో చిరంజీవి వైనావయ".. అంటూ ఓ కవి రాయల గొప్ప దనాన్ని చెప్పాడు. ఈ వాఖ్యాలు విన్నా, చదవినా పెనుకొండలో రాయల వైభవం ఎంత వైభవంగా సాగిందో కనుల ముందు సాక్షాత్కారం అవుతుంది. అబ్బురపరిచే కట్టడాలు, కోటగోడలు, అలయాలు ఇలా ఒక్కటేమిటే కొండపై ఎటు చూసినా నాటి చారిత్రక గొప్పదనానికి అద్దం పడుతుంది. రాయల రెండవ రాజధాని, శ్రీకష్ణ దేవరాయలు వేసవి విడదిగా పెనుకొండ గుర్తింపు పొందింది. పెనుకొండ అనంతపురం నుంచి 72 కి.మీ., బెంగుళూరుకు 154 కి.మీ. దూరంలో వుంటుంది. పెనుకొండ అనగానే అక్కడ రాచరిక కట్టడాలు గత చరిత్రను తెలియజేసే ఎన్నో అద్భుతాలు గుర్తుకు వస్తాయి.

ప్రజాశక్తి -పెనుకొండ

పెనుకొండకు బ్రహ్మాపురం, ఘనగిరి, ఘనాద్రి, ఘనాచలం అనే పేర్లు ఉన్నాయి. రాయల వైభవానికి పెనుకొండ కోట ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. సాంస్కృతిక వారసత్వాన్ని, రాజఠీవిని ప్రదర్శించే ఎన్నో కట్టడాలు పెనుకొండ కోట లోపల, వెలుపల ఉన్నాయి. కోట ప్రధాన ప్రవేశం-ఉత్తర దిక్కున గల ఆంజనేయస్వామి సన్నిధి, పార్శ్వనాథ దేవాలయం, కాశీ విశ్వేశ్వరుని కోవెల, రామభద్రాలయం, గగన మహల్, తిమ్మరుసు జైలు, గాలి గోపురం, అజితనాథ సన్నిధి, వీరన్నకొండ, పెద్దకొండపై నరసింహస్వామి గుడి, కోటలోపల తూర్పున ఐముక్తీశ్వరాలయం, పశువులకెర- పాలకెర, బసవన్న బావి పుష్కరిణులు, కోట వెలుపల బాబయ్య దర్గా సందర్శనీయ స్థలాలు. ఆలయాలు, కోటగోడలపై ఎన్నో శాసనాలున్నాయి. అక్కడక్కడ శాసన స్తంభాలున్నాయి. కోట ఉత్తర ద్వారం దగ్గరున్న ఆంజనేయస్వామి విగ్రహం మహా గంభీరంగా ఉంటుంది. విగ్రహం ఎత్తు సుమారు 12 అడుగులుండ వచ్చు. కోట ప్రవేశం ముందు స్వామి సన్నిధిని సుందరంగా నిర్మించారు. గుడి గోడలపై విజయనగర చక్రవర్తి శ్రీక్రిష్ణదేవరాయలు, అరవీటి తిరుమలరాయలు తదితర విజయనగర ప్రభువుల శాసనాలున్నాయి. కోటకు నాలుగుదిక్కులా నాలుగు ప్రవేశమార్గాలున్నాయి. తూర్పున గోరంట్ల ద్వారం, పడమర రొద్దం ప్రవేశ మార్గం, దక్షిణాన భోగసముద్రం చెరువు వాకిలి ఉన్నాయి. అన్నిచోట్ల ఆంజనేయుని ఆలయాలున్నాయి. ఉత్తరద్వారం గుండా కోటలోపలికి వెళ్లగానే ఎదురుగా నరసింహస్వామి సన్నిధి కనిపిస్తుంది. కోటగోడలపై సదాశివ రాయల శాసనాలు కనిపిస్తాయి. అక్కడి నుంచి కొంచెం ముందుకు కదిలితే వెంకటరమణుని గుడి, ఆ తర్వాత వినాయక దేవాలయం, ఆ పక్కనే పచ్చ పార్శ్వనాథ గుడి ఉంటాయి.


గగనమహల్...



గగనమహల్‌గా పిలువబడుతున్న కట్టడం ఒక రాజభవనం. రెండు అంతస్తులతో, కొన్ని గదులతో అలరాడుతుంది ఈభవనం. దీని నిర్మాణం ఇండో- పర్షియన్ శైలిలో ఉంటుంది. మొదటి అంతస్తులో దర్బారుగది ఉంది. కానీ రాజు అక్కడ కూర్చొని సభ నిర్వహించే అంత విశాలంగా ఉండదు. గగనమహల్ చాలాచిన్నది. రాజభవనానికి ఉండవలసిన హంగులు లేవు. చుట్టూ సైనికుల కాపలా భవనాలు లేవు. చంద్రగిరిలోని రాజభవనం నిర్మాణాన్ని అనుసరించి గగనమహల్ ను కట్టించి ఉండవచ్చు. గగనమహల్ శ్రీక్రిష్ణదేవరాయల వేసవి విడిదిగా ఖ్యాతిగాంచింది. వాస్తవానికి రాజుల పాలనలో వెలువడిన సాహిత్యంలో గగనమహల్ ప్రస్తావన ఎక్కడా లేదు. వేసవి విడిది అనడానికి వాడుక కథనాలు మాత్రమే ఆధారం. మహల్‌పై ఉన్న ఒక ఫలకంలో 1575 అని సంవత్సరం చెక్కారు. దాని ప్రకారం శ్రీక్రిష్ణదేవరాయల మనుమడైన మరో శ్రీక్రిష్ణదేవరాయలు ఆ భవనాన్ని వినియోగించి ఉంటాడని చరిత్రకారులు చెబుతుంటారు. అరవీటి రామరాయలు-క్రిష్ణదేవరాయల పెద్దకుమార్తె తిరుమలాంబల సంతానమే మరో శ్రీక్రిష్ణదేవరాయలు. రక్కసి-తంగడి యుద్ధం(1565) తర్వాత రాజకుటుంబీకులు పెనుకొండకు వచ్చారు. పెనుకొండను విజయనగర సామ్రాజ్యానికి రాజధానిగా చేసుకుని అరవీటి తిరుమల దేవరాయలు రాజ్య పాలనను తిరిగి ప్రారంభించాడు. తిరుమలరాయలు శ్రీక్రిష్ణదేవరాయల చిన్న కుమార్తె వెంగళాంబను వివాహం చేసుకున్నాడు. గగనమహల్ ఎదురుగా తిమ్మరుసును ఖైదు చేసిన గది, గాలిగోపురం ఉంది. జైన తీర్థంకరుడు, అజితనాధ స్వామి దేవాలయం చాలా సుందరంగా ఉంది. గుడి నిర్మాణం విజయనగర శైలిలో సాగింది. జైన శిల్పాలు విశేషంగా ఆకట్టుకుంటాయి. ఆ సన్నిధి పక్కనే బసవన్న బావిగా పిలవబడుతున్న కోనేరుఉంది. కోనేరుమెట్లపై బసవన్న విగ్రహం ఉంది. దానిని గారతో నిర్మించారు. బసవన్న బావి ముందు శ్రీక్రిష్ణ దేవరాయల శాసనం (1510) ఉంది.

ఐముక్తీశ్వరాలయం

అజితనాథగుడి నుంచి గోరంట్ల కోటవాకిలి వైపు వెళ్లే మార్గంలో కుడి పక్కన ఐముక్తేశ్వరాలయం ఉంది. ఆలయంపేరు అవిముక్తేశ్వర సన్నిధి అని శాసనాల్లో ఉంది. జనం వాడుకలో ఐముక్తేశ్వరాలయంగా పిలుస్తున్నారు. ప్రధాన ప్రవేశం పడమర వైపు ఉన్నా.. గుడిని తూర్పునకు ఎదురుగా కట్టారు. గర్భగుడి, అంతరాళం, ముఖ మండపం, మహామండపం, రంగ మండపం, యాగ మండపం, బయట బన మండపాలతో సంపూర్ణ దేవాలయంగా భాసిల్లుతోంది. ప్రధాన గోపురం భారీగా ఉన్నా నిర్మాణం అసంపూర్తిగా ఉంది. మూలవిరాట్- శివలింగం 'అవిముక్తేశ్వర' స్వామిగా పూజలందుకుంటోంది. శివ లింగానికి ఎదురుగా ముఖమండపంలో నందీశుడు కొలువయ్యాడు. నందివిగ్రహం విజయనగర శైలికి దర్పణంగా ఉంటుంది. విజయనగర నిర్మాణాల తొలిదశకు చెందిన కోవెలలోని స్తంభాల్లో చెప్పుకోదగ్గ శిల్పాలు లేవు. శివయ్యసన్నిధి చాలా విశాలంగా ఉంది. గుడిని ఎవరు ఎప్పుడు కట్టించారనడానికి ఖచ్చితమైన ఆధారాలు లేవు. గుడిలోని తొలి శాసనాన్ని బట్టి రెండో హరిహర రాయల కుమారుడైన ఒకటో దేవరాయల కాలం(క్రీ.శ.1406-1422)లో కోవెల రూపుదిద్దుకొని వుండవచ్చని తెలుస్తోంది. సంస్కృతం, తెలుగు, కన్నడ భాషల్లో శాసనాలున్నా సంస్కృతశాసనాలు మాత్రమే చారిత్రక వెలుగును ప్రసరింప చేస్తున్నాయి. తెలుగు, కన్నడ శాసనాలు రూపు చెదిరాయి.



పెనుకొండ కోట ముఖద్వారం



కొండపై ఉన్న కోనేరు

జైన తీర్థంకరుడు...


పార్శ్వనాథస్వామి కొలువైన కోవెల విశాల ప్రాంగణంలో ఉంది. పార్శ్వనాథస్వామి సన్నిధి హొయసల రాజులకాలంలో రూపుదిద్దుకొన్నది. జైనతీర్థంకరుని విగ్రహం అద్భుతంగా ఉంది. స్వామి పాదాల కింద పీఠంపై కన్నడ శాసనం ఉంది.

కాశీ విశ్వేశ్వరుని సన్నిధి

జైనగుడి నుంచి బయటకు వచ్చి కొన్ని అడుగులు వెళ్తే కాశీ విశ్వేశ్వరుని సన్నిధి కనిపిస్తుంది. కాశి కోవెల అత్యద్భుత శిల్ప సంపదకు ఆలవాలమయింది. దఢమైన గుడి గోడలపై ఉన్న సుందర శిల్ప దశ్యాలు భక్తి పారవశ్యంలో ముంచెత్తుతాయి. గర్భగుడి గోడలపై ఉన్న సూక్ష్మ శిల్పాలు రమణీయంగా ఉంటాయి. శివపురాణం, రామాయణం, మహాభారతంలోని వివిధ ఘట్టాలను వివరించే శిల్పాలు, జానపద కళారూపాలు కనువిందు చేస్తున్నాయి. విశ్వేశ్వరుని సన్నిధిలో వీరభద్రుని విగ్రహం మహాగ్రంగా ఉంది. ఆలయ బయటి గోడలపై నలు చెరుగులా రాయలవారి రాజముద్ర ఉంది. సూర్యుడు, చంద్రుడు, నంది, కత్తి, బొమ్మలున్న ముద్రికలు గుడి అంతటా ఉండడం విశేషం. విజయనగర సామ్రాజ్యంలో ముఖ్య భూమికను పోషించిన 'పెనుకొండ సీమ' కొన్నేండ్ల పాటు ఉమ్మత్తూరు(మైసూరు) పాలకుల ఆధీనంలోకి వెళ్లింది. శ్రీక్రిష్ణదేవరాయలు పట్టాభిషిక్తుడైన తర్వాత క్రీ.శ.1510లో ఉమ్మత్తూరు పాలకులను పారదోలి పెనుకొండ సీమను తిరిగి దక్కించుకున్నాడు. ఆ విజయానికి గుర్తుగా కాశీ విశ్వేశ్వరాలయాన్ని కృష్ణరాయలు కట్టించాడు. అందువల్లనే గుడినిండా రాయల రాజముద్రికలు కనిపిస్తాయి. కోవెల పక్కనే కోనేరు ఉంది. దేవాలయం ముందున్న దీప స్తంభం ఎంతో కళాత్మకంగా ఉంది.

రామభద్రాలయం....

విశ్వేశ్వరాలయ సందర్శన తర్వాత అదే ఆవరణలోని రామభద్రాలయానికి వెళ్తే విజయనగర సామ్రాజ్య శిల్పశైలి సాక్షాత్కరిస్తుంది. గుడి బయటిగోడలపై అనంత శిల్పసంపద ఉంది. రామాయణం, మహాభారతంలోని గాధలకు సంబంధించిన ఎన్నో శిల్పాలు కనువిందు చేస్తున్నాయి. ఆలయ మహా మండపంలో భారీ స్తంభాలున్నాయి. ఆ స్తంభాల్లోని శిల్పాలు అద్భుతంగా ఉన్నాయి. శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుడు మూలవిరాట్‌గా కొలువుదీరారు. ఆ విగ్రహాలు నయనానందకరంగా ఉన్నాయి. మారుతి రామాయణ కావ్యాన్ని చేతబట్టి ధ్యానముద్రలో ఉండడం ఆశ్చర్యం కలిగించే అంశం. గుడి ముందు ఎత్తయిన దీపస్తంభం ఉంది. దేవాలయ ప్రవేశమార్గంలో ఒక వైపు ఆంజనేయుడు-మరో వైపు గరుకుత్మంతుని నిలువెత్తు విగ్రహాలను పెద్దబండలపై చెక్కారు. ఆలయంలో కనిపించే విశేష శిల్ప దశ్యాలనుబట్టి శ్రీరామసన్నిధిని విజయనగరరాజ్య ప్రభువు సాళువ నరసింహరాయలు నిర్మించి ఉండవచ్చని తెలుస్తుంది. సాళువ 1485-90 మధ్య సామ్రాజ్యాన్ని పరిపాలించాడు. హంపికి వెళ్లకముందు పెనుకొండ సీమను పాలించాడు. పెనుకొండకు రాక మునుపు చంద్రగిరిలో విజయనగర సామంత రాజుగా పాలన సాగిస్తూ రాజ్యంలో ఎన్నో ఆలయాలను కట్టించాడు. కాగా విశ్వేశ్వర, రామభద్రాలయాల్లో ఎటువంటి శాసనాలు లభించలేదు.



పెనుకొండ అభివృద్ధిపై చిన్నచూపు



ఘన చరిత్ర కీర్తికలిగిన రాయల వేసవి విడది పెనుకొండ నాటి ప్రాభవాన్ని కోల్పోతోందనే చెప్పాలి. పాలకులు పెనుకొండను ప్రచార ఆర్భాటానికి ఉపయోగించుకుంటున్నారే తప్పా అభివృద్ధిని మాత్రం పట్టించుకోవడం లేదననే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, తరువాత కొత్త రాష్ట్రంలో టిడిపి కాస్త పెనుకొండపై కొంత మేర దృష్టి సారించారు. ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు రాయల ఉత్సవాలు పేరుతో వేడుకలు నిర్వహించారు. తరువాతి కాలంలో అవి కూడా కనుమురుగు అయ్యాయి. 2010 ఆగస్టు 6,7,8వ తేదీల్లో శ్రీ కృష్ణదేవరాయల పంచ శతాబ్దిపట్టాభిషేక మహోత్సవాలను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. రాయల వైభవాన్ని చాటే విధంగా మూడురోజుల పాటు అత్యంత వైభవంగా రాయల 500 పట్టాభిషేక మహోత్సవాలను నిర్వహించింది. అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య, గవర్నర్ లక్ష్మీనరసింహన్‌తో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ప్రముఖులు ఇందులో పాల్గొన్నారు. అనాడు జరిగిన సభలో పెనుకొండ అభివృద్ధిపై అనేక హామీలను గుప్పించారు. పెనుకొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని, ఇందుకు అసరమైన నిధులను విడుదల చేస్తామని చెప్పారు. అయితే ఇవి ఆచరణలో అనుకున్న స్థాయిలో ముందుకు సాగలేదు. కొండపై శిథిలావస్థకు చేరుకున్న రాయలనాటి కట్టడాలైన గగన్‌మహల్, గాలి గోపురం, తిమ్మరసు బందీఖానా తదితర వాటి పునరుద్ధరణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన తరువాత టిడిపి అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం 2014లో రాయల ఉత్సవాలను నిర్వహించింది. ఆ తరువాత ఉత్సవాల జాడలేకుండా పోయింది. కొండపైకి రోడ్డును పూర్తి చేశారు. విద్యుత్ సదుపాయాన్ని కల్పించారు. పెనుకొండ పర్యాటక ప్రాంతం అవుతుందని భావిస్తున్న ప్రజల ఆశలు పాలకుల నిర్లక్ష్యంతో అడియాశలు అవుతున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి పెనుకొండ పట్టణాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసి, ప్రతి ఏటా రాయల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

అనంతచారి, తహశీల్దార్
శుభాకాంక్షలు
ప్రజాశక్తి
మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నాగరాజు
వి.ఆర్.ఓ. పెద్దమంతూరు.

ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అనంతచారి, తహశీల్దార్
ప్రజాశక్తి
మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
షేక్ బాబా
వి.ఆర్.ఓ. ఎం. కొత్తపల్లి.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రతి అక్షరం ప్రజల పక్షాన నిలుస్తూ, నిత్యం ప్రజా సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి, అధికారుల దృష్టికి తెస్తూ... వారధిగా పనిచేస్తున్న ప్రజల పత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాత్రికేయులకు శుభాకాంక్షలు. మీ...

అభిమానులు, సోమందేపల్లి

అనంతచారి, తహశీల్దార్
ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజలపక్షరం నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారానికి అక్షరమే అయుధంగా పోరాటం చేస్తూ.. 42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ వసంతంలోకి జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రికకు ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43 వార్షికోత్సవ శుభాకాంక్షలు
రామమోహన్
వి.ఆర్.ఓ., కంబాలపల్లి
రొద్దం మండలం

ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...

id Indian Designs
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
గార్మెంట్స్ రంగంలో కొత్త అధ్యయనాన్ని సృష్టించి కరువు మండలంలో కల్పవృక్షంలా నిరుద్యోగ యువతీ, యువకులకు, మహిళలకు ఉపాధి కల్పిస్తూ వేల కుటుంబాలకు, వెలుగులు నింపుతూ... ఇండియన్ డిజైన్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అభివృద్ధికి చేదోడు వాదోడుగా ఉన్న ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ఇండియన్ డిజైన్స్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ
హిందూపురం, పరిగి మండలం.

ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

సి. శ్రీనివాసులు, హిదయతుల్లా, రాజు, శేగిపల్లి నాగరాజు, లవకుమార్ (పెద్దిరెడ్డిపల్లి)
గంగిరెడ్డి (విట్లాపల్లి), మారుతి మోద, వై. రామకృష్ణ (శ్రీరంగరాజులపల్లి), శ్రీనివాసులు (బేరేపల్లి), బాలాజి (వంగలపల్లి)

ఎం.డి.యు. నిర్వాహకులు, పరిగి మండలం

అనంతచారి, తహశీల్దార్
ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
42 వసంతాలు పూర్తి చేసుకొని 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు, యాజమాన్యానికి, మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ..
రమేష్, VRO
రెడ్డిపల్లి, రొద్దం మండలం

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పత్రిక సిబ్బందికి ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు...
మీ శ్రేయోభిలాషి
గోరంట్ల.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సిబ్బందికి, పాఠకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు...
మండల రెవిన్యూ కార్యాలయం
గోరంట్ల

ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సమాజం మారాలని, సమసమాజం రావాలని.. ప్రజా ఉద్యమాలకు వేదికగా.. ప్రతి అక్షరం ప్రజలపక్షం నినాదంతో అక్షర సమరం సాగిస్తున్న ప్రజాశక్తికి, మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ..
సివిల్ డి టీ. పోతన్న

ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం వార్తలు, కథనాలు, నిజాలను నిర్భయంగా రాసూ... దినదినాభివృద్ధి చెందుతున్న ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి అడుగుడుతున్న శుభసందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు
జి.ఎం. శేఖర్
బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు, కేంద్ర సెన్సార్ బోర్డు మెంబర్, పెనుకొండ అసెంబ్లీ ఇంచార్జి

ప్రజాశక్తి 43 వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
అనంతచారి, తహశీల్దార్
ప్రజాశక్తి
మండల ప్రజలకు, అధికారులకు, నాయకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సూర్యనారాయణ
వి.ఆర్.ఓ. లోచెర్ల.

ప్రజాశక్తికి 43వ వార్షికోత్సవం శుభాకాంక్షలు...
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు హృదయపూ్వాక శుభాకాంక్షలు...
ఎం.రవి
బిజెపి పెనుకొండ అసెంబ్లీ కో కన్వీనర్

ప్రజాశక్తి కి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి దిన దినాభివృద్ధి చెందుతూప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగెత్తి చాటుతూ, 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు...
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
కె.రఫీ ఖాన్
వైసిపి మైనార్టీ నాయకులు, కొడిగెనహళ్లి, పరిగి.

మాలగుండ్ల రవీంద్ర, మాలగుండ్ల మల్లికార్జున
అక్షరమే ఆయుధంగా ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజా అభిప్రాయాలను ప్రచురిస్తూ... 42 వసంతాలు పూర్తిచేసుకొని 43వ వసంతంలోకి అడుగుడుతున్న సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ 1981-2023 వార్షికోత్సవం
రామాంజినేయులు
వైస్ ఎంపీపీ, పెనుకొండ మండలం.

ప్రజాశక్తి 43rd ANNIVERSARY శుభాకాంక్షలు
నిజాన్ని నిర్భయంగా రాస్తూ... ప్రతి అక్షరం ప్రజల పక్షాన రాస్తూ... దినదినాభివృద్ధి చెందుతూ 43వ వసంతంలోకి అడుగుపెడుతున్న ప్రజాశక్తి దినపత్రికకు శుభాకాంక్షలు తెలుపుతూ....
డి. నాగరాజు
బార్ అసోషియేషన్ అధ్యక్షులు, పెనుకొండ